# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 13-11-2015**

ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు స్టడీ సెంటర్ల ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే గ్రూప్ పరీక్షలతో పాటు జిఆర్ఇ, టోఫెల్ తదితర పరీక్షలకు, దేశవ్యాప్తంగా జరిగే ఇతర పోటీ పరీక్షలకు అనుగుణంగా రాష్ట్ర విద్యార్థులను తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విదేశాల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం అందిస్తున్న సహాయంపై విస్తృత ప్రచారం జరగాలని, సమాజంలోని అత్యంత వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారు ఈ పథకాల ద్వారా లబ్ది పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**